భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడవాలి

జగిత్యాల: భాగ్యరెడ్డి వర్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ దివాకర, అధికారులు

కథలాపూర్: భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీడీవో, తహసీల్దార్, తదితరులు

- అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర
- ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి

జగిత్యాల, మే 22: భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో బుధవారం భాగ్యరెడ్డి వర్మ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి అదనపు కలెక్టర్ పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, నిజాం పాలనలో సమాజంలోని రుగ్మతలను పారదోలెందుకు బాలికల విద్య, మూఢ నమ్మకాలకు వీరోచితంగా పోరాటం చేశారన్నారు. హరిజనుల కోసం ఎన్నో కార్యక్రమాలను చేపట్టి హరిజనోద్ధరుడిగా పేరు సంపాదించారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమాధికారి రాజ్ కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి సాయిబాబా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీధర్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ

కథలాపూర్, మే 22: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భాగ్యరెడ్డి వర్మ చేసిన సేవలను అధికారులు కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, తహసీల్దార్ ముంతాజిబొద్దీన్, ఎంపీవో ప్రవీణ్, ఏఈ చంద్రశేఖర్, ఏపీవో రాజేందర్, ఈసీ లక్ష్మయ్య, తౌఖీర్‌అహ్మద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్

- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి లోక బాపురెడ్డి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి లోక బాపురెడ్డి

కథలాపూర్, మే 22: రైతులను కాంగ్రెస్ మోసం చేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి లోక బాపురెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 500 చొప్పున బోనస్ ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని, ఇప్పుడేమో సన్న వడ్లకే ఇస్తామనడం దారుణమన్నారు. ప్రభుత్వ అసమర్థతతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి రెండు నెలలు గడిచినా పూర్తిస్థాయిలో కొనుగోళ్లు జరుగలేదన్నారు. పలు గ్రామాల రోడ్లకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరైతే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని ఆపేయడం సిగ్గుచేటన్నారు. రాళ్లవాగు ప్రాజెక్టు కుడికాలువ మరమ్మతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 10 లక్షలు మంజూరు చేసిందని, ఆ పనులను కాంగ్రెస్ నిలిపివేసిందన్నారు. అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, బీఆర్ఎస్ నాయకులు కల్లెడ శంకర్, గుండారపు గంగాధర్, ఎండీ రఫీ, కొండ ఆంజనేయులు, మిర్యాల వెంకటేశ్వర్‌రావు, చెక్కపెల్లి రాజ్‌కుమార్, జెల్ల వేణుగోపాల్, నాంపెల్లి లింబాద్రి, కల్లూరి రమేశ్, బీ మహిపాల్‌రెడ్డి, ఎంజీ రెడ్డి, సబ్బని గంగు, కొత్తపెల్లి శ్రీనివాస్, ఏజీబీ మహేందర్, ఏనుగు ఆదిరెడ్డి, ముదాం నరేశ్, పుర్కుటపు గంగారెడ్డి, రాచర్ల రవి, పడాల భూమేశ్, జూపక మహేశ్, ఎండీ ఇర్ఫాన్, లక్ష్మీనర్సయ్య, మహేశ్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భవనంపై నుంచి పడి కూలీ మృతి

ఇబ్రహీంపట్నం, మే 22: భవనంపై నుంచి కూలీ పడి మృతిచెందిన ఘటన మంగళవారం అర్ధరాత్రి తర్వాత మండలంలోని వర్షకొండలో జరిగింది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన దగుడు ముఖడే(60) వర్షకొండలోని ఓ సంఘ భవనంలో అద్దెకు ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. మంగళవారం రాత్రి వేడిగా ఉందని భవనంపై అంతస్తులో నిద్రించాడు. భవనంపై పిట్టగోడ లేకపోవడంతో అర్ధరాత్రి మూత్రవిసర్జన కోసం లేచి నిద్రమబ్బులో ముందుకు నడవడంతో ప్రమాదవశాత్తు కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. ముఖడే కుమారుడు రాంజీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా, ఘటనా స్థలాన్ని సీఐ నవీన్‌కుమార్ పరిశీలించారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

జగిత్యాల రూరల్, మే 22: పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన చొప్పదండి చంద్రప్రకాశ్(20) చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే... చంద్రప్రకాశ్ ఈనెల 17న గడ్డి మందు తాగాడు. కుటుంబసభ్యులు జగిత్యాలలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. వైద్యుల సలహా మేరకు సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. కాగా, చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు పేర్కొన్నారు. చంద్రప్రకాశ్ బాబాయ్ ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాళ్లు

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్, మే 22: జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో బుధవారం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు తమ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినులను ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోనే చేర్పించాలని కోరారు. అనంతరం టీజీసీజీటీఏ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ముద్రించిన ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్ నోడల్ అధికారి నారాయణ, డిగ్రీ లెక్చరర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురేందర్‌రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి

వసతులు కల్పించాలి

పెగడపల్లి, మే 22: ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అమ్మ ఆదర్శ పాఠశాలలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పథకం కింద మండలంలో 22 పాఠశాలలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. పాఠశాలలు పునఃప్రారంభమయ్యేలోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో మహేందర్, పీఆర్ ఏఈ శంషేర్‌అలీ, ఏపీఎం సమత, ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనర్సింహ స్వామి జయంతి

కోరుట్ల: ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకు వస్తున్న భక్తులు

జగిత్యాల టౌన్, మే 22: జిల్లా కేంద్రంలోని ధనలక్ష్మి సూర్య భగవాన్ సహిత ధన్వంతరీ ఆలయంలో బుధవారం లక్ష్మీనర్సింహ స్వామి జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 108 కలశాలు ఏర్పాటు చేసి భక్తులతో అభిషేకం జరిపించారు. అనంతరం హోమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్తెపు శంకర్, డాక్టర్ రాజన్న, డాక్టర్ ధనుంజయ్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, గరిపెల్లి ప్రవీణ్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, మే 22: నల్లగొండలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణం వైభవంగా జరిపించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ చెన్నాడి సత్యనారాయణరావు, ఈవో వెంకన్న, జూనియర్ అసిస్టెంట్ కమలాకర్, అర్చకులు శ్రీనివాసాచార్యులు, మనోజ్‌చార్యులు, రజినీకాంత్‌చార్యులు పాల్గొన్నారు.

కోరుట్ల, మే 22: పట్టణంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణం జరిపించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సారంగాపూర్, మే 22: బీర్‌పూర్ మండలంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ మసర్తి రమేశ్, కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, ఆలయ చైర్మన్ సాప్రూట్, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొల్ముల రమణ, మాజీ జడ్పీటీసీ జలజ, అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఔదార్యం

రాయికల్, మే 22: ఇటిక్యాల జడ్పీ ఉన్నత పాఠశాల ప్రహరీకి 1998-99 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ. 25000తో గేట్ తయారు చేయించి బుధవారం ప్రధానోపాధ్యాయుడికి అప్పగించారు. పూర్వ విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాటిపల్లి గంగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రాయికల్, మే 22: మండలంలోని వీరాపూర్ ప్రాథమిక పాఠశాలలో 1984-85 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు బుధవారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. మిత్రులంతా ఒకచోట కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. బాల్యంలో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు నందెల్లి మదన్మోహన్ రావు దంపతులను శాలువాతో సత్కరించి, జ్ఞాపక అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దుంపల స్వామిరెడ్డి, సోమ నర్సారెడ్డి, సుంకెసాని శోభారాణి, నీలి మహేందర్, నీలి నారాయణ, సర్దార్, సోమ నరేందర్, కనికరపు స్వామి, మోతె రాజం, శ్రీరాముల రవీందర్, చెదల శంకర్, నీలి మహిపాల్, షేక్ ఇబ్రహీం, ఎర్రోళ్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థులు

బీటులో దినుసుల కొనుగోలు

జగిత్యాల టౌన్, మే 22: జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం మక్కలకు క్వింటాల్‌కు రూ. 1860-2111 చొప్పున ధర పలికినట్లు మార్కెట్ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. ఎంటీయూ 1010 రకం రూ. 2011-2025, హెచ్ఎంటీ రూ. 2140-2140, జైశ్రీరాం రూ. 2256-2340, అనుములు రూ. 4059-6890, కందులు రూ. 7300-9430, చిక్కుళ్లు రూ. 4559-4559, నువ్వులు రూ. 12,889-12,889, పెసర్లు రూ. 5555-5555, అలసందలు రూ. 7889-7889, మినుములు రూ. 5000-5000, పసుపు గోల రూ. 8111-8111, పసుపు కాడి రూ. 10011-10011 చొప్పున ధర పలికినట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

WANTED

★ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు గైనిక్, అనుభవం గల నర్సులు (GNM/B.Sc Nursing) కావలెను. స్వయంగా సంప్రదించండి: పుల్లెల హాస్పిటల్, KNR.
NTK-317429

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పంచాయతీరాజ్ ఏఈ సస్పెన్షన్

కొడిమ్యాల, మే 22: మండలంలో పంచాయతీరాజ్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్‌ను సస్పెండ్ చేస్తూ కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో చంద్రశేఖర్ సెక్టోరల్ అధికారిగా విధులు నిర్వహించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందున సస్పెండ్ చేసినట్లు తహసీల్ కార్యాలయ అధికారులు తెలిపారు.

కరపత్రం ఆవిష్కరణ

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న గీత సత్సంగం భక్త మండలి సభ్యులు

మల్లాపూర్, మే 22: మండల కేంద్రంలోని భరతమాత కూడలి వద్ద గీత సత్సంగం మల్లాపూర్ భక్త మండలి ఆధ్వర్యంలో గీత జ్ఞాన యజ్ఞం వేడుకలకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు శివ శ్రీనివాస్, రుద్ర రాంప్రసాద్, భక్త మండలి సభ్యులు రాంకిషన్, లక్ష్మీరాజం, సత్యనారాయణగౌడ్, సురేశ్, రవి, రాకేశ్, ఆనంద్, రాజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీరన్న ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

బీరన్న ఆలయంలో పూజలు చేస్తున్న విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి, మే 22: పెగడపల్లి మండలం నంచర్ల, మద్దులపల్లి గ్రామాల్లో బుధవారం నిర్వహించిన బీరన్న పట్నాల వేడుకలకు విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరయ్యారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాములుగౌడ్, నాయకులు శోభారాణి, సంజీవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిశీలన

పెగడపల్లి, మే 22: మండల కేంద్రంతో పాటు లింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బుధవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శ్రీనివాస్ తనిఖీ చేశారు. దవాఖానల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారులు, గర్భిణులకు క్రమం తప్పకుండా వ్యాక్సినేషన్ చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

దవాఖాన ఆవరణను పరిశీలిస్తున్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శ్రీనివాస్

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

గ్రామస్తుడికి మందులు అందజేస్తున్న జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్

మల్లాపూర్, మే 22: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ సూచించారు. మండలంలోని ఓబులాపూర్ ఎస్టీ తండా గ్రామంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వానకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ శిబిరంలో 104 మందికి వివిధ పరీక్షలు చేసి, మందులు అందజేశారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి శ్రీధర్, మండల వైద్యాధికారి వాహిని, సీహెచ్‌వో రామ్మోహన్, సూపర్‌వైజర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రవళి, సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల తనిఖీ

నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీఆర్డీవో సంపత్‌రావు

జగిత్యాల రూరల్, మే 22: జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల, జగిత్యాల అర్బన్ మండలం గోపాల్‌రావుపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్‌రావు బుధవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం త్వరగా తూకం వేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 137 కేంద్రాలు ఏర్పాటు చేయగా, 65 కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా మార్కెటింగ్ డీపీఎం మల్లేశం, ఏపీఎం గంగాధర్, సీసీలు, వీవోఏలు, సభ్యులు, సిబ్బంది, తదితరులున్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

బ్యాటింగ్ చేస్తున్న ఎస్ఐ రామకృష్ణ

పెగడపల్లి, మే 22: క్రీడలతో యువతలో స్నేహభావం పెంపొందుతుందని ఎస్ఐ జాడి రామకృష్ణ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం మండల ఫొటో, వీడియోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగిత్యాల, కరీంనగర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేశ్, ఉపాధ్యక్షుడు రాకేశ్, సభ్యులు జనార్దన్‌రెడ్డి, గురుప్రసాద్, శేఖర్, లక్ష్మణ్, శ్రీనివాస్, గంగాచారి, క్రీడాకారులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ధర్మపురి, మే 23: పట్టణంలోని మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాల(బాలికల)లో ప్రవేశానికి మైనార్టీ విద్యార్థినుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సంజీదాబాను బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 90630 59241, 95057 28273 నంబర్లలో సంప్రదించాలన్నారు..

యూనిఫాం సకాలంలో అందజేయాలి

జగిత్యాల రూరల్, మే 22: విద్యార్థులకు యూనిఫాం సకాలంలో అందజేయాలని డీఆర్డీవో సంపత్ రావు సూచించారు. జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో యూనిఫాం కుడుతుండగా, బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో మాట్లాడుతూ, మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కార్యక్రమంలో డీపీఎం మల్లేశం, ఏపీఎం గంగాధర్, సీసీలు, వీవోఏలు, స్వశక్తి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల రూరల్, మే 22: జగిత్యాల రూరల్ మండలం కల్లెడ 11కేవీ గ్రామీణ ఫీడర్ లైన్ సమీపంలో చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతులు చేపడుతున్నట్లు విద్యుత్ అధికారి రంజిత్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కల్లెడ గ్రామంలో గురువారం ఉదయం 8.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

విరాళం అందజేత

మల్యాల(కొడిమ్యాల), మే 22: మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి మంచిర్యాలకు చెందిన నక్క రాజయ్య-లక్ష్మి దంపతులు బుధవారం రూ. 50 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సెక్షన్ క్లర్క్ రాజేందర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం

రాయికల్, మే 22: ఇటిక్యాల గ్రామంలో బుధవారం బీసీల ఐక్యత కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రొట్టె శ్రీధర్, ఉపాధ్యక్షులుగా భూషణ వేణి శ్రీనివాస్, సింగని నవీన్, ప్రధాన కార్యదర్శిగా కనపర్తి శ్రీనివాస్, కోశాధికారిగా బయ్యని అంజయ్య, సంయుక్త కార్యదర్శిగా కొక్కెర చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చిన్న లింబాద్రిగౌడ్ ఎన్నికయ్యారు.

పిల్లలను ప్రభుత్వ కళాశాలలోనే చేర్పించాలి

విద్యార్థితో మాట్లాడుతున్న అధ్యాపకులు

సారంగాపూర్, మే 22: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అధ్యాపకులు పెంబట్ల, కోనాపూర్ గ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. పదో తరగతి పూర్తయిన విద్యార్థుల ఇండ్లకు వెళ్లి కళాశాలలో విద్యా బోధన, వసతుల గురించి వివరించారు. పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. అధ్యాపకులు రాజు, రాజేందర్, వెంకటేశ్వర్లు, సుజాత, సౌజన్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కథలాపూర్, మే 22: మండలంలోని సిరికొండ మాజీ సర్పంచ్ సంకమాధురి భర్త రాజేందర్ ఇటీవల మృతిచెందాడు. బాధితకుటుంబాన్ని బుధవారం మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీటీసీ నాగం భూమయ్య పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు గుండారపు గంగాధర్, మిట్టపల్లి గంగారెడ్డి, కొండ ఆంజనేయులు, మిర్యాల వెంకటేశ్వర్‌రావు, మహేందర్‌రెడ్డి, ఏజీబీ మహేందర్, గంగు తదితరులున్నారు.

జేఎన్టీయూ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా ప్రభాకర్

బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రభాకర్

కొడిమ్యాల, మే 22: మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా ప్రభాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభాకర్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

ఎల్వోసీ మంజూరు

కథలాపూర్, మే 22: చింతకుంట గ్రామానికి చెందిన కాశవత్తుల పద్మ కాలుకు శస్త్ర చికిత్స కోసం రూ. 85 వేల ఎల్వోసీని విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంజూరు చేయించినట్లు కాంగ్రెస్ నాయకుడు వంశీ బుధవారం చెప్పారు. విప్, ఎమ్మెల్యేకు పద్మ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ కుల గణన చేపట్టాలి

మారుతీనగర్, మే 22: స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే బీసీ కుల గణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్లు బుధవారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. బీసీ సంఘం నాయకులు బొమ్మెల శంకర్, ఆకుల శ్రీనివాస్, సదానందం, ఆవుల శ్రీకాంత్, అజయ్, నాగరాజు, అంజయ్య, కృష్ణ మూర్తి, ప్రతాప్, రాజు, శిరీష్, రవీందర్, భాస్కర్ తదితరులున్నారు.

ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న బీసీ సంఘం నాయకులు